

చికి-ముకి

లక్ష్మి

"రహస్యం చెపుతున్నా. మళ్లీ మానవమాత్రుడికి ఈ గుట్టు వెల్లడైందా మన పరువు దక్కదు. జాగ్రత్త!"

"ఏమిటది?"

"నోరు జారి ఎవరి చెవినన్నా వేశావా మనకిహ పుట్టగతు లుండవు."

"మొదట చెప్పి, తరువాత భయపెట్టినా ప్రయోజనం ఉంటుంది."

"ఇంతటి రహస్యం నీ నోట దాగుతుందా అని నాకు సందేహం."

"నీ సందేహానికేంగాని అసలు రహస్యం అంత ప్రమాదకరమైందని తెలుసుకున్నతరువాత విన కుండా ఉంటే మొదట నా ప్రాణం ఆగదు."

"ఎందుకొచ్చిన గొడవ పోనివ్వూ. వెళ్లి కాసిని కాఫీనీళ్లు గొంతులో పోసుకొని మనదారి మనం పోదాం."

"మా బాబ్బాబుగా. చెబుదూ. పుణ్యం ఉంటుంది. నువ్వు చెప్పకపోతే ఈ చెట్టుక్రిందే నిరసన వ్రతం ఆరంభిస్తాను."

"అటువంటి పిచ్చి పనులేం చెయ్యకు. కొంప అంటుకుంటుంది. మొదట కాఫీ తాగి ...."

"అలాగే .... కాఫీఖర్చులన్నీ నేనే పెట్టుకుంటా. ఆ విషయం కాస్త చెబుదూ."

"ఏమేం లేదు. వ్యవహారరీత్యా ఏదో పేచీ వచ్చి చికీపేరు చెబితే ముకి మండిపడ్డాడు. మాటల్లేవు. మధ్య రాయబారం నన

ద్వారానే సాగుతుంది."

నడుస్తున్న కాశీపతి హఠాత్తుగా ఆగిపోయాడు. గుడ్లప్పగించి కోదండపాణివంక అలాగే చూస్తూ నిలబడ్డాడు. అతను ఆ 'షాక్'నుంచి తేరుకొని సాధారణస్థితికి రావటానికి రెండు నిమిషాలైంది.

"ఏ వీ టీ వి టీ ! నిప్పంటుకుందంటావ్. హమ్మయ్య, ఇహ పరవాలేదు. నేను బతికి బైట పడ్డాను దేవుడా !" కాఫీడబ్బులు నష్టమయినా ఫరవాలే దనుకున్నాడు కాశీపతి.

రహస్యం చెప్పింతరువాత కోదండపాణికి గుండె బరువు తగ్గినట్లయింది. ముసిముసి నవ్వులు నవ్వు కుంటూ అన్నాడు. "ముకి 'ఎక్స్‌టెన్షన్' బుట్ట దాఖలా కావచ్చు."

"కాలాంతకుడయ్యా ముకి. ఏమిటో అను కుంటున్నావ్. ఈ కుర్రవెధవల ఆటలు అయన ముందు సాగవు."

రోజూ ఇదే ధోరణిలో సాగిపోతుంటుంది వాళ్ల సంభాషణ. కోదండపాణీ, కాశీపతి కలెక్టరాఫీసు గుమాస్తాలు. వాళ్లు చర్చిస్తున్న చికి, ముకి ఎవరో కాదు. కలెక్టర్ చక్రధరరావు చికి, సిరస్దార్ ముకుందరావు ముకి. వాళ్ల సంభాషణ మరోప్రాణికి అర్థంకాకుండా ఉండటానికి ఏర్పాటు చేసుకొన్న సాంకేతికపదా లవి.

ఉదయం ఒకచేత సంచి, మరొకచేత గొడుగు తీసుకొని టవును బస్సుకోసం చింతచెట్టు క్రింద నిలబడటం లగాయతు సాయంత్రం ఆఫీసు పనులు ముగించుకొని నాయర్ హోటల్‌లో కాఫీ తాగే వరకూ వాళ్ల దైనికజీవితంలో ఎటువంటి చిన్న మార్పు వచ్చినా సహించలేరు.

"విన్నావా !" ఒకరోజు ఉదయం హఠాత్తుగా అనుకోకుండా కోదండపాణి కాశీపతి యింటికొచ్చి చెప్పాడు "చికి, ముకి అన్నదమ్ములట !"

కాశీపతి నమ్మలేకపోయాడు. "అంటే ఒక తల్లికడుపున పుట్టిన వాళ్లంటావ్ !"

"అవును."

"అంటే నువ్వు చెప్పేది నిజమే నంటావ్ ?" ఇంకా నమ్మకం కలగలేదు కాశీపతికి.

కోదండపాణికి అరికాలుమంట నెత్తికెక్కింది. "అహ నమ్మొద్దు. నేను చెప్పింది పచ్చి అబద్ధం."

"ఇదుగో, అలా కోప్పడితే ఎలా చెప్పు. ఇటువంటి గొప్పవిషయం నమ్మడానికి పుట్టించిన బ్రహ్మకయినా కాస్సేపు పడుతుంది. ఇంతకీ ఆ యిద్దరూ ఒక తల్లి బిడ్డలంటావ్ ?"

"అనేదేమిటి. ఒక తల్లి బిడ్డలే. యీ విషయము తెలుసుకోడానికి నేను ఎన్ని తిప్పలు పడ్డా నంటావ్."

"కావచ్చు. ఒరేయ్ చిన్నీ ! మంచినీళ్లు పట్టుకు రారా. నా గొంతు తడారిపోయింది." అంటూ ఆశ్చర్యాన్ని దిగమింగుకుంటూ కుర్చీలో కూలబడ్డాడు కాశీపతి. అతని మెదడు వేడెక్కింది. నరాలు చురుగ్గా పనిచెయ్యసాగాయి. లోపల్నుంచి చిన్ని పట్టుకొచ్చిన మంచినీళ్లు తాగి మనస్సు స్వాధీనం చేసుకొని అన్నాడు. "చూశావా, ఇంతకాలం అదే ఆఫీసులో పనిచేస్తున్న మనకి తెలియకుండా తెలివిగా ప్రవర్తిస్తున్నారు !"

"ఆ గొడవంతా అలా ఉంచు. ఇక ముందుంది ముసళ్లపండగ. ముకి దాఖలుచేసుకున్న 'సర్వీస్ ఎక్స్‌టెన్షన్' చికికి పెద్ద సమస్య అయి కూచుంది.

"అవును మరి. ఒకప్రక్క సోదర ప్రేమ మరొకప్రక్క కీర్తిసంపద రెండూ రెండు ధృవాల్లా గున్నాయి. 'శాంక్షన్' చేశాడా అన్న కృతజ్ఞుడై ఉంటాడు. లేదా కర్తవ్యపాలన కోసం అన్ననయినా లెక్కచెయ్యని కర్మిష్ఠి అని ప్రభుత్వం హర్షిస్తుంది. ఏది వరిస్తాడో మహాను భావుడు.'

"అక్కడే ఉంది కిటుకు. ఏదో రాసి ఐ. ఏ. యస్. పాసయినట్టుకాదు. ఇందులో చూపించాలి తెలివి తేటలు."

"ముకికి యాభై అయిదేళ్లు నిండాయి. హాయిగా 'పెన్షన్' తీసుకొని కృష్ణా, రామా అంటూ కూర్చోక ఎందుకొచ్చిన బాదరబందీ చెప్పు."

"కాలం మహా గడ్డుగా ఉందిరా! మా ఆవిడ ప్రతిదానికి మా పక్కింటి వాళ్లతో పోటీ పడుతుంది" విలపించాడు సోమసుందరం తన చిన్ననాటి మిత్రుడితో.

నీవింకా అదృష్ట వంతుడివి!! మా ఆవిడ లక్షాధికార్ల భార్యలతో పోటీ పడుతుంది." చెప్ప లేక చెప్పాడు మిత్రుడు.

ఎస్. మాధవరావు, (విజయవాడ)

"నెలనెలా చేతికొచ్చే డబ్బు చేదటయ్యా ! అందులో ఆయనకి ఎదిగొచ్చిన ఆడపిల్ల యింట్లో ఉంది. దానికి పెళ్లి చెయ్యొద్దూ ?"

ప్రస్తుతం ముకుందరావు ముందున్న పెద్ద సమస్య అదే. ఆయన జీవితకాలంలో యింత వరకూ ఎవరికీ, ఏవిషయంలోనూ భయపడ లేదు. హుజూర్ సిరస్దారుగా ఏజిల్లాలో పని చేసినా, ఎక్కడున్నా, ఒక్క కలెక్టర్ దొరవారికి మాత్రం 'హెచ్. ఎస్.'. మిగిలినవాళ్లకి సింహస్వప్నం.

ఆఫీసు టైముకు ఒక గంట ముందే వస్తారు. పదిగంట లవ్వగానే అటెండెన్స్ రిజిస్టర్ చెక్‌చేసి కలెక్టర్ టేబులుకు పంపించేస్తారు, ఆలస్యంగా వచ్చినవాళ్ల వివరాలతోసహా.

మిగిలిన ఆఫీసు వ్యవహారాల్లోనూ ఎటువంటి లోపం రానివ్వరు. దేవేంద్రుడు దిగొచ్చినా కరుణ చూపించని స్వభావం. తన విషయంలోనూ అంతే. ఆఫీసుగుమ్మంలో కాలుపెట్టింది మొదలు తిరిగి యింటికి వెళ్లేవరకూ యంత్రంలా పని చేస్తారు. మిగిలినవాళ్లూ ఒళ్లు వంచి ప చెయ్యాలని ఆయన పట్టుదల. మధ్యాహ్నం ఇంటి నుంచి తీసుకొచ్చే ఫ్లాస్కుతప్ప బయటికెళ్లి హోటల్లో టిఫిన్ తీసుకొనే అలవాటు లేదు. ఆ ఫ్లాస్కులో ఉంది కాఫీయో, విషమో మరో మానవమాత్రుడికి యీనాటివరకూ తెలియదు. తరువాత రాత్రి ఎనిమిదింటికి యింటికి వెళ్లిం తరువాతే భోజనంగురించి ఆలోచించేది. అంతే. ఎప్పుడయినా అంతకు మించి ఒక పట్టు పట్టు నస్యం, అదీ అవసరమైతే !

"అది ముసలి పులి ! ఎంతకయినా తగును !" అని వ్యాఖ్యానిస్తుంది ఆయనగురించి కోదండపాణి వర్గం. టేబులుమీద ఎన్ని ఫైళ్లున్నా, ఎంత పనున్నా ఇట్టే ముగించేస్తారు ముకుంద రావుగారు. ఒక్కొక్కసారి కలెక్టర్‌గారికే నడుం విరిగినంతపని అవుతుంది, ఆయనదగ్గర్నుంచి వచ్చే ఫైళ్లు చూడలేక.

"ఆరు నూరయినా, నూరు ఆరయినా మన దగ్గర ఎవరి ఆటలూ సాగవు" అంటారు ముకుంద రావుగారు. ఆ మాట ముమ్మాటికీ నిజం. బెంప రతి శివరావు దగ్గర్నుంచి సూపర్ సీనియర్ శేషయ్యవరకూ ఆయనపేరు చెప్తేనే హడల్ !

కలెక్టర్ల విషయంలోనూ అంతే. ఉద్యోగరీత్యా గౌరవించినా వాళ్ల లోతుపాతులు క్షుణ్ణంగా తెలుసు ముకుందరావుగారికి. తాను అరటిపండు ఒలిచి చేతిలో పెట్టినట్టు అన్నిపనులూ ముగించి వాళ్లముందు పెడ్తే ఒక సంతకం గీసి పారేస్తారు. అంతకన్నా పొడిచేదేమీ లేదని ఆయనకి బాగా తెలుసు. ఈ విషయం దాదాపు పదేళ్ల నుంచి ఆయన మనస్సులో బాగా నాటుకుపోయింది. పాత ఐ. సి. ఎస్. ఆఫీసరైతేనే ఆయన గౌరవించేది. ఐ. ఏ. యస్. లు వచ్చిం తరువాత ఆయన మనసు మారిపోయింది. నిన్న గాక మొన్న వచ్చిన కుర్రకుంకలు అనుకుంటారు. ఒక్కొక్కప్పుడు బహిరంగంగా చెప్పేందుకూ శంకించరు. ఇటువంటి పరిస్థితుల్లో ఎవరయినా ఆయన మాటకు అడ్డుచెప్పారా యిక సింహగర్జన ప్రారంభ మవుతుంది. చివరికి చేసేదేం లేక 'పిల్లలతో నా దుంప తెగుతుంది.' అసలు తెలియనూ తెలియదు. చెప్తే అర్థంచేసుకొనే జ్ఞానమూ లేదు!' అనేసి పూరుకుంటారు. ఈ వ్యాఖ్యలన్నీ యింటికొచ్చింతర్వాతే!

ఇటువంటి సమయంలో ఆయన తమ్ముడు చక్రధరరావు ఆనర్స్ పాసయ్యాడు. వెంటనే ఐ. ఏ. యస్. పరీక్షకు పంపించాలని నిశ్చయించుకున్నారు ముకుందరావుగారు.

"ఏవో నాలుగుముక్కలు ముక్కున ఇరికించుకొని ఐ. ఏ. యస్. పాసైనా ప్రాణం తీస్తున్నారు. నువ్వూ ఒక ఐ. ఏ. యస్. అయి నావంటి ముసలి సిరస్దార్ ప్రాణం తియ్యి" అన్నారు తమ్ముడితో. చక్రధరరావుకు అన్నయ్యని చూస్తేనే భయం. ఇక ఆయన అభిప్రాయానికి ఎదురు చెప్పే ధైర్యం ఎక్కడ్నుంచి వస్తుంది. ఒకవేళ అలా చెప్పటం సంభవిస్తే మాటల్తో వదుల్తారా ?

33—వ పేజీ చూడండి

పూవు మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీ సరియైన దర్యనుగురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన మీకు యిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేది, వేళ వివరములున్నూ, మీ సరియైన చిరునామా యున్నూ వెంటనే వ్రాసి పంపండి.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదీలగాయతు 12 మాసములలోను మీ యొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయముకలుగునో, మీ ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్ద్రవ్యలాభము మొదలగు వానినిగురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రమే వి పి గా పంపగలము. (వి. పి. చార్జీలు ప్రత్యేకం) దుష్టగ్రహము లేవయినా వున్న యెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా పూచీపైనపంపబడును మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా నుండనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt DevDutt Shastri, Raj Jyotishi (WP-13) Jullundur City.

చిక్కి - ముక్కి

27-వ పేజీ తరువాయి

ముకుందరావుకు అసలు ఋా పట్టభద్రులని చూస్తేనే అసహ్యం. చక్రధర్‌కూడా పట్టభద్రుడేకదా! అతని ఇంగ్లీషులో తప్పులు తీసి చూపడం ఆయనకు ఆనందం. తెలుగులో ఎన్ని తప్పులు రాసినా ఖాతరుచెయ్యరు. అతని ఇంగ్లీషు గురించే ఆయనబాధ అంతా. గవర్నమెంటు ఉద్యోగాలకు ఎగబాకేవాళ్ళు మొట్టమొదట ఇంగ్లీషులో మంచి అనుభవం సంపాదించాలని ఆయన పట్టుదల. ఉన్నట్టుండి హఠాత్తుగా మొట్టడి ప్రారంభిస్తారు. "మీవల్ల గుడ్డిగవ్వంత ప్రయోజనం లేదు. ఈ రోజుల్లో ఎందుకూ పనికిరాని అణాకానీవెధవకూడా ఐ. ఏ. ఎస్. అయి కూచుంటున్నాడు. ఇక మా అంతటివాళ్ళు లేరని విర్రవీగుతుంటారు." అని. అయినా మనస్సులో తమ్ముడు ఐ. ఏ. యస్. పాసై కలెక్టర్ అవ్వాలని అనుక్షణం దేవుణ్ణి కోరుకుంటూనేఉంటారు ప్రస్తుతం తనపై పెత్తనం చెలాయించే ఐ. ఏ యస్. కలెక్టర్లమీద తనకున్న పగ తీర్చుకోడనికి ఆయనకున్న మార్గం అదొక్కటే కావచ్చు.

తల్చుకుంటే కలెక్టరేకాదు, అటువంటి కలెక్టర్లని యాభైమందిని తయారుచెయ్యగల శక్తి ఆయనకున్నదని లోకానికి చాటాలి. తన హయాంలో ఆ అవకాశం దొరకనివ్వలేదు. ఆపరిస్థితుల్లో ఎవరూ ఏమీ చెయ్యలేరు. పరిస్థితులు ఆయన్ని బానిసచేశాయి. ఇప్పటివరకూ యింకొకరికి లొంగి పనిచెయ్యాల్సొచ్చింది. ఇటువంటి అవస్థ తమ్ముడికి రాకుండా చెయ్యాలనే ఆయన కోరిక అసలు నిజం చెప్పాలంటే పరీక్షకు వెళ్ళే చక్రధర్‌కన్నా ఐ. ఏ. యస్. పుస్తకాలు ఆయనే ఎక్కువసార్లు చదవటం జరిగింది. 'అది చదివావా, యిది చదివావా, యీ న్యూస్ తెలుసుకున్నావా, మేధస్సును పరీక్షించేనిమిత్తం మెరికల్లాంటి ప్రశ్నలు తొమ్మిది అడుగుతారట!' సదా యిదే గొడవ.

చక్రధరరావుకి బేజారెత్తిపోయింది. పోరు పడలేక ఒకరోజు ధైర్యంగా బదులు చెప్పాడు "మనిషి ఐ. ఏ. ఎస్. కోసం ప్రాణా లర్పించాలంటారా ?"

"అవున్రా! ప్రాణా లర్పించాల్సిందే! ఇప్పుడు నేను బండచాకిరీ చేసి ప్రాణా లర్పిస్తున్నాను చూడు. ఇలా ఆఖరుదశలో చావకుండా సుఖంగా ఉండటానికి మొట్టమొదట ప్రాణాలర్పించాల్సిందే!"

"మరి ప్రాణా లుండొద్దూ ?"

"అన్నీ ఉంటాయి! నాకేం నీతులు నేర్పక్కర్లేదు. నోరు మూసుకో!"

ఆయన చెప్పే ధోరణి చక్రధర్‌కు కాస్త ధైర్యం యిచ్చింది. "మీకు నీతులేం నేర్పటం లేదు. ఉన్న వాస్తవాన్ని చెప్పాను."

"పోరా వెధవ. పెద్ద వాస్తవాన్ని తెలుసుకున్నావ్. నీమంచికే కదరా నేను ఏడ్చేది నీకు

కుటుంబం
అంతటికీ
ఉపకరించే
సముచితమైన
సబ్బు

మార్గో సబ్బు



అతి నాజూకుగా, రమ్యమైన వాసనలీనే ఈ సబ్బు స్త్రీలకు, పిల్లలకు అతి మృదువుగా వుండే చర్మాన్ని పరిపోషించడంలో సాటిలేనిది. శుద్ధిచేసిన వేపనూనెతో తయారుచేసి, సుగంధ పరిమళాలతో మేళవించబడిన ఈ సబ్బు చర్మవ్యాధు లన్నింటినీ నివారించి, శరీరానికి వన్నెలు తేవడంలో ప్రసిద్ధికెక్కినది.

ది కలకత్తా కెమికల్ కంపెనీ లిమిటెడ్, కలకత్తా-29

దక్షిణ ఇండియా ఆఫీసు: 5/149, బ్రాడ్వే, మద్రాసు-1.

నామీద అంత అక్కసుగా ఉంటే కలెక్టర్నై నీ పగ తీర్చుకుందువుగానీలే. అప్పటిదాకా నాగావంటే ఆ నోటికి రెండు కుట్లేస్తాను" అన్నారు. ముకుందరావుగారు. మరో సందర్భంలో యిటువంటి వివాదమేవచ్చి తమ్ముణ్ని కొట్టటంగూడా జరిగింది. ఆయనభార్య, కూతురు అడ్డుపడకపోతే వ్యవహారం చాలాదూరం పోయేది. కాస్త సమాళించుకొని "పరీక్ష పాసయ్యేదారి చూడరా. పరీక్ష పాసై నా తలమీదే వచ్చి కూచో. కావాలంటే నా కాన్ఫిడెన్షియల్ రిపోర్టు కరెక్టు చెయ్యి. దానికోసమయినా ఐ. ఏ. ఎస్. పాసవ్వు. పోరా వెధవ."

ముకుందరావు తన కూతురు వివాహం గురించి కూడా ఆలోచించలేదు. తమ్ముడు ఐ. ఎ. ఎస్. పాసవ్వాలి. అదే ఆయన ఏకైక వాంఛ.

"ఇలా నన్ను చిత్రవధ చేస్తున్నావ్. చూడు, ఒకరోజు నేనే కలెక్టర్నై నీ కాన్ఫిడెన్షియల్ రిపోర్టు కరెక్టుచెయ్యకపోతే నా పేరు చక్రధరరావు కాదు" అనుకొన్నాడు మనస్సులో.

చివరికి ముకుందరావు కోరిక తీరింది. ఆయన ఆశలు ఫలించాయి. చక్రధరరావు అనుకున్నట్లే కాన్ఫిడెన్షియల్ రిపోర్టు దిద్ది చూపించాడు.

తమ్ముడు తన డివిషన్‌కే కలెక్టర్‌గా రావటం ఆయన కెంతో సంతోషాన్ని కలిగించింది. కాని అది ఆయన తలవిధి అని ఎవరూ అనుకోలేదు.

ఆ తరువాత పరిస్థితులు తలక్రిందు లయ్యాయి. కలెక్టర్ చక్రధర్ అన్నగారి మాట నిలబెట్టలేదు. 'ప్రేమ, ప్రేమ' అని ఆయన ఇష్టానికి వ్యతిరేకంగా తనకు నచ్చిన పిల్లను పెళ్ళిచేసుకున్నాడు.

పెళ్ళి అయింతరువాత చక్రధర్ అతని భార్య పార్వతి రెండుమూడుసార్లు ఏదో మాటవరసకి వచ్చి మొహం చూపించారు. కాని ముకుందరావు ఆయనభార్య వాళ్ళ గుమ్మం తొక్కలేదు. ఒకసారి యింటికి రమ్మని బలవంతపెట్టడం జరిగింది. ముకుందరావు తన కూతుర్ని పంపినా తాను పోలేదు. తన భార్యను వెళ్ళనివ్వలేదు. ఆమె కూడా భర్త ఆజ్ఞను మీరి వెళ్ళలేదు.

ముకుందరావు ఎవర్ని అదుపులోపెట్టినా వయస్సునుమాత్రం అదుపులో పెట్టలేకపోయారు. యాభై అయిదేళ్ళు అనుకోకుండానే దాటిపోయాయి. ఇంకా తాను అధికారుల అనుమతిపొంది మరో అయిదు సంవత్సరాల పాటు పనిచెయ్యొచ్చు. ఇంట్లో వయసొచ్చిన పిల్ల ఉంది. పెళ్ళి చెయ్యాలి. ఇప్పటివరకూ సంపాదించిన సంపాదన తమ్ముడి చదువుకోసం ఖర్చుపెట్టారు. ఇటువంటి పరిస్థితుల్లో తాను 'రిటైర్' అయితే పిల్లపెళ్ళి ఎల్లా సాధ్యపడుతుంది. మరో అయిదు సంవత్సరాలు ఎలా అయినా కష్టపడి పనిచెయ్యాలనుకున్నారు. కాని ప్రతిసంవత్సరం కలెక్టర్ తనకు అనుమతి ఇస్తుండాలి. పోయిన రెండు సంవత్సరాలు అనుమతి యిచ్చిన కలెక్టర్ బదిలీ అయి వెళ్ళిపోయారు. ఇప్పుడున్న కలెక్టర్ చక్రధరరావు!

చక్రధరరావు తనయింటికి రాకపోయినా పార్వతి అప్పుడప్పుడు వస్తూనే ఉంటుంది. కారు హారన్ వినగానే కలెక్టర్‌భార్య వస్తుంది. తన 'ఎక్స్టెన్షన్' గురించి చెబుదామని నోటివరకూ వస్తుంది. పార్వతి యింట్లో అడుగుపెట్టి భయపడుతూ నమస్కరించగానే ఆమె తన మాట వివకుండా వివాహంచేసుకున్న తమ్ముడి భార్య అయిపోతుంది. ఇహ అభిమానం అడ్డుపడి నోట మాట రాకుండా చేస్తుంది. పార్వతిమనస్సు నిష్కల్మషమైంది. ఆమెకు ఇదేం తెలియదు. సరాసరి లోపలికెళ్ళి సరస్వతిని మనసారా కావిలించుకొని "అక్కా, బావగారు, మీరూ యిక మా యింటికి రాకూడదనే తీర్మానించుకున్నారన్నమాట. మరీ వత్తిడిచేస్తే విజయని పంపిస్తారు. ఇలాగే మాటలతో వదిలి ప్రయోజనంలేదు. ఒకరోజు అందర్నీ కట్టకట్టుకొని కార్లోవేసి తీసుకెళ్ళిపోతాను."

"మరి మీ బావగార్నేం చేస్తావ్ ?" చురకలాంటి సరస్వతిప్రశ్నకి పార్వతి సిగ్గుపడి నెమ్మదిగా అంటుంది "బావగార్నిమాత్రం వదులుతానా .... అక్కయ్యా, నాకూ అమ్మా నాన్నా లేరు. ఆ కొరత మీరే తీర్చాలి !"

పై సంభాషణ విన్నంతవరకే ముకుందరావు మనస్సుకు శాంతి. తరువాత మళ్ళీ తన కుటుంబం.

> ప్లీడర్ పద్మనాభంగారికి అపరిచిత వ్యక్తి ఎవరో ఒకరోజున ఉత్తరం రాశాడు. "పీలు నామాలు రాయించడంలో మీరు ఘటికులని నాకు తెలుసు. ఈమారు ఎక్కడైనా పని తగిలితే నా పేరు స్వేచ్ఛగా వాడుకో వచ్చని మీకు తెలియజేస్తున్నాను" అపరిచిత వ్యక్తి అనుమతి ఇచ్చాడు.
>
> డి. ఎస్. రావు, (సూర్యాగుపేట)

తాను కట్టుకున్న ఆశాసౌధాలు, తన కూతురు పెళ్ళి జ్ఞాపకంరాగానే గుండె చెదరిపోతుంది.

చక్రధరరావు ఆఫీసులో ఉన్నప్పుడు కలెక్టరన్నమాట మరచిపోయి తమ్ముడిమీద తాను చెలాయించే అధికారంతో ఎక్స్టెన్షన్‌గురించి అడుగబోయి మళ్ళీ ఏదో గుర్తొచ్చి పిడుగుపడ్డట్టు కూలిపోతారు ముకుందరావుగారు. ఆక్షణం ఆయన్లో కలిగే ఆవేదనకు, కోపానికి యీ ప్రపంచం కాలి మసైపోలే దేమా అనిపిస్తుంది.

అక్కడ కుర్చీలో కూర్చుంది కలెక్టర్ ! కాదు తన తమ్ముడు ! కాదు తనకు ద్రోహం తలపెట్టిన వంచకుడు ! చక్రధర్ కలెక్టరయినా ఫరవాలేదు. తమ్ముడయినా ఫరవాలేదు. ఇప్పు డతను రెండూ కాదు! తనకోసం దేవుడు సృష్టించిన వేదన !

ఆఫీసులో యిద్దరూ ఏనాడూ అన్నదమ్ముల్లా మాట్లాడుకోలేదు. అటువంటి అవసరం వస్తే కాగితాలద్వారా సంప్రదింపులు జరుగుతాయి. లేదా యితరులద్వారా రాయబారం జరుగుతుంది. ఏనాడూ తమ్ముడి అంతస్తుకూ, హోదాకూ భంగం రాకుండా ప్రవర్తించారు ముకుందరావుగారు.

చివరికి ఒకరోజు ఎక్స్టెన్షన్ నిరాకరించ బడినట్లు కలెక్టర్ ఉత్తరువు వచ్చింది. అది చూ సంతోషపడాలో, విచారించాలో అర్థంకాలేదు. 'ఇంతకన్నా ఎక్కువ వేరే ఏం చెయ్యగలడు' అనుకొన్నారు.

ఇన్ని సంవత్సరాలనుంచి పనిచేస్తున్న ఆఫీసు, పరిసరాలు తృప్తిగా విడిచిపెట్టే అవకాశం లేకపోయింది. 'నాకు మగసంతానం లేదనే కొరత లేదు. నా చక్రధరే నాకు సకలం !' అనుకొనేవారు. ఈనాడు తన కొడుకు కలెక్టర్నై, సరే, వాడూ యిలాగే పోట్నాడి తన్ను కాదని వెళ్ళినా చివరికి సరస్వతికయినా అతన్ని పోరి తన ఆజ్ఞకు బద్ధుణ్ణి చేసుకొనే హక్కు ఉండేది. మరది దగ్గర ఆమె అటువంటి అధికారాన్ని ఎలా చెలాయించ గలుగుతుంది. దేవుడే తనను వంచించాడు.

ముకుందరావు మొహంలో ఎటువంటి సంచలనం కనిపించలేదు. రోజూ ఆఫీసు విడిచిపెట్టి వెళ్ళినట్టే వెళ్ళారు.

గుమ్మంలో కాలుపెట్టగానే యింటిముందు కారాగిన శబ్దం వినిపించింది. ముకుందరావు ఆ శబ్దం విననట్లే తన గాంభీర్యానికి ఎటువంటి లోటు రాకుండా నడిచి వెళ్ళిపోయారు.

"అక్కయ్యా ! బావగారికి యాభైఅయిదేళ్ళంటాయి. తమ్ముడి చదువులకోసం కష్టపడింది చాలక యింకా విజయ పెళ్ళికోసం గూడా ఆయన్ని కష్టపెట్టాలని చూస్తున్నారా. తనంతటి తమ్ముడు సంపాదిస్తున్నప్పుడు ఆయన కెందుకు చెప్పండి యీ శ్రమ ! ఇన్నాళ్ళూ మీముందొక రహస్యాన్ని దాచాను. ఇక దాచి ప్రయోజనం లేదు. పరస్పరం మేమెంత అర్థంచేసుకున్నా మా పెళ్ళిముందు వారు నా దగ్గర ఒక వాగ్దానాన్ని తీసుకొన్నతరువాతగాని వివాహానికి సమ్మతించలేదు. 'నేను సర్వదా మీ చెప్పుచేతలలోనే ఉంటా' నని మాట ఇచ్చింతరువాతే నన్ను చేబట్టారు. కాని మా పెళ్ళి మీ మనసుల్లో అపార్థాన్ని కలిగించింది. వారు సంపూర్ణంగా ఈ వాగ్దానం నావల్ల నెరవేరుతుందనే నమ్మకంతోనే నన్ను వివాహమాడారు. ఇది వారి తప్పెలా అవుతుంది? ఆయన చేసిన తప్పు ఒకటే. అన్నముందు ధైర్యంగా మనసు విడిచి మాట్లాడే శక్తి లేదు. విజయ పెళ్ళికోసం ఎక్స్టెన్షన్ అప్లై చేశారని నాతో చెప్పి బాధపడని క్షణం లేదు. ఇప్పటికయినా అనుమతిస్తే కావలసిన ఏర్పాట్లన్నీచేద్దాం."

"పార్వతీ!"

లోపలి కొచ్చారు ముకుందరావుగారు. పార్వతి నమస్కరించి తల వంచుకొని నిల్చుంది.

"చికిగా డేడి?"

"ఎవరు?"

ఆఫీసు సాంకేతిక ప్రయోగాన్ని పొరపాటుగా అనేసినందుకు నాలుక కొరుక్కొని "కలెక్టర్‌గారు ...." అన్నారు.

"మీకోసం యింటి గుమ్మం వరకూ వచ్చి మిమ్మల్ని చూడగానే మీముందు నిలబడే ధైర్యం చాలక పారిపోయారు. ఆయన తరఫున నా తరఫున నేనే క్షమార్పణ కోరుకుంటున్నాను" అన్నది వినయంగా పార్వతి.

ఆయననోట మాట రాలేదు. మనసులో అనుకున్నారు. "నా తమ్ముడు. కలెక్టర్ చక్రధరరావు ఐ. ఏ. యస్ !"

★